


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,11 మే 2025

8 పేజీలు


### పారిశ్రామికవేత్తలకు ఎఫ్‌ఎఫ్సీలు

# చక్కని వేదికలు

### ఏపీఐఐసీ రాష్ట్ర చైర్మన్ మంతెన





**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** భవిష్యత్తు పారిశ్రామిక రంగంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్సీ) లు కీలకపాత్ర పోషించనున్నాయని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎఫ్ఎఫ్సీలు చక్కని వేదికలని ఏపీఐఐసీ రాష్ట్ర చైర్మన్ మంతెన రామరాజు,జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతిల నెహ్రూ పేర్కొన్నారు. శనివారం జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపీఐఐసీ రాష్ట్ర చైర్మన్ మంతెన రామరాజు, జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతులనెహ్రూ,ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరై సుమారుగా రూ. 10 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న నూతన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసినసభాకార్యక్రమంలో చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి నియోజక వర్గంలో ఒక ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలుచేపట్టిందన్నారు. ఈవిధంగా175 నియోజక వర్గంలో ఈ కాంప్లెక్స్ నిర్మించడం ద్వారాపెద్దఎత్తున యువతకుఉపాధి అవకాశాలు అందుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 39 నియోజకవర్గాల్లో నూతనంగా శంకుస్థాపనలు చేయగా మరో పదకొండు గత 2014-19 కాలంలో నిర్మాణాలు చేపట్టి మధ్యలో నిలిచిపోయిన 11 కాంప్లెక్స్ లు మొత్తం 50 నియోజకవర్గాల్లో రానున్న మూడు నెలల్లో ఈ ఎఫ్ఎఫ్సీలు వినియోగంలోకి రానున్నాయని ఆయన తెలిపారు. సూక్ష్మ చిన్న,మధ్యతరహా పారిశ్రామిక రంగంలో పరిశ్రమలు స్థాపించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ బహుళ అంతస్తుల పారిశ్రామిక భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలనిలక్ష్యంతో గౌరవరాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర ఎన్డీఏకూటమి నాయకులు పని చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఒక పరిశ్రమ స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులు, ఇతర మౌలిక సదుపాయాల వేగంగా కల్పించడం జరుగుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రణాళికలు ప్రసిద్ధం చేసిందన్నారు. గత 2014-19 కాలంలో అనంతపురంలో ఏర్పాటు చేసిన కియా కార్ల తయారీ కంపెనీ నేడు సుమారుగా 4.50 లక్షల కార్లు

- తరువాయి 2లో..



### పిడిఎస్ బియ్యం పంపిణీపై విజిలెన్స్ మరింత

# విస్తృత పరచాలి

### లక్ష్యాల నిర్ధారణలో అలసత్వం చూపవద్దు..

### - కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** రబీసీజన్లోధాన్యం సేకరణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేసుకునే విధానంలో దిగుబడుల అంచనా మేరకు లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, పిడిఎస్ లక్ష్యాలను అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకునే బాధ్యత, అందుకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ రైస్ నిల్వలు జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల)పై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తో రబీ ధాన్యం సేకరణ, సి ఎమ్ ఆర్ లక్ష్యాలు, పిడిఎస్ బియ్యం పంపిణీ, కెర్నల్ వెరైటీ, రబీ సీజన్ ప్రారంభం నాటికి స్టాక్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో నిర్దిష్టమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఆమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. పిడిఎస్ బియ్యం సరఫరావిధానంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన కార్యాచరణఅమలుచేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభం నాటికి ముందే పిడిఎస్ బియ్యం

- తరువాయి 2లో..

### సాంకేతిక పరిజ్ఞానంతో

# వైద్య సేవలు..

### డిఎంఈ డాక్టర్ నరసింహం



**కాకినాడ,మేజర్‌న్యూస్:** వైద్య రంగంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని ఉన్నతమైన ఫలితాలు సాధించ వచ్చని డి.ఎమ్.ఇ డాక్టర్ డి.వి.వి. ఎల్ నరసింహం పేర్కొన్నారు. శనివారం జిజిహెచ్ ప్రాంగాణంలోని ఆర్థోపెడిక్ విభాగం సెమినార్ హాల్లో ఆర్థో పెడిక్ విభాగం నిధులు సుమారు 2.82 లక్షల వ్యయంతోనూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్‌బోర్ట్ ఇంటరాక్టీవ్

- తరువాయి 2లో..

# రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విప్లవంకు శ్రీకారం

175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు...
రూ.11.5 కోట్లతో ద్రాక్షారామంలో
ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన...
రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలు, ప్రగతి కోసం కృషి...
మహిళా పారిశ్రామికవేత్తలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వ కృషి
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ..



**రామచంద్రపురం/ద్రాక్షరామం,మే10మేజర్‌న్యూస్:** ప్రతిఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలో ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా రాష్ట్రంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదల్చిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 39 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు4ఎకరాల విస్తీర్ణంలో రూ. 11.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 26000 చదరపు అడుగుల నిర్మిత స్థలంలో కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో వివిధ రకాల పారిశ్రామిక యూనిట్ల స్థాపన కోసం మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ లలో ప్రధానంగా సూక్ష్మ, చిన్న వ్యవస్థాపకులకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చిన్నస్థాయిలో తయారీ, సేవా యూనిట్లు వాణిజ్య సంస్థలు గిడ్డంగులు అసెంబ్లింగ్ యూనిట్లను ఈకాంప్లెక్స్‌లలో

- తరువాయి 2లో..

# పారిశ్రామికవేత్తలకు ఎఫ్ఎఫ్సీలు చక్కని వేదికలు

మొదటిపేజీ తరువాయి

తయారీ చేస్తుందన్నారు. మరొకక్క పరిశ్రమలకు అనువుగా పెద్ద ఎత్తున పోర్టుల అభివృద్ధి శ్రీకారం చేపట్టిందని ఆయన తెలిపారు. జగ్గంపేటలో ఏర్పాటు చేయనున్న ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు సమన్వయంతో పనిచేసి రానున్న ఆరు నెలల్లో వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వినతి మేరకు 500 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రానున్న రోజుల్లో ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని చైర్మన్ మంతెన రామరాజు తెలిపారు.

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఇండస్ట్రీస్ హబ్ స్థాపనకు నేడు నాంది పలకడం జరిగిందన్నారు. పారిశ్రామికంగా వెనకబడిపోయిన జగ్గంపేట నియోజకవర్గంలో ఎఫ్ఎఫ్సీని కాకినాడ జిల్లాలోని మొట్టమొదటిసారిగా శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల అవసరాలు,ఆలోచనలకు అనుగుణంగా అవసరమైన పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ముందుకు రావాలన్నారు. ఈ బహుళ అంతస్తుల పారిశ్రామిక భవనం ఎంఎస్ఎంఈల స్థాపనకు ఇదోక చక్కని వేదికని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. చిన్నచిన్న పరిశ్రమలకు అణువుగా విద్యుత్తు ఇతర సదుపాయాలు ఈ కాంప్లెక్స్ లో కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ లో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులకు స్థానికంగా పండించే పంటలకు గిట్టుబాటు ధర దక్కడమే కాకుండా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పొందుకోవచ్చున్నారు. సుదీర్ఘమైన రెండు జాతీయ రహదారులు ఈ ప్రాంతానికి అతి చెరువుగా ఉండంతో పాటు పుష్కలంగా నీరు, విద్యుత్తు అందుబాటులో ఉన్నాయన్నారు. అధికారులు ఈ ఎఫ్ఎఫ్సీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి 6 నెలల్లోగా అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా భవిష్యత్తులో 500 ఎకరాలల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.. చైర్మన్ మంతెన రామరాజును కోరారు.

ఏపీఐఐసీ జెడ్ఎం ఎ.రమణారెడ్డి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని మొట్టమొదటిసారిగా జగ్గంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేయనున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను 5.20 ఎకరాల విస్తీర్ణంలో 26వేల చ.అ స్థలంలో సుమారు 20 యూనిట్లు పెట్టుకునేందుకు వీలుగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కాంప్లెక్స్ అందుబాటులో రావడం ద్వారా ఎంతో మందిని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ పద్మజా దేవి, జగ్గంపేట తహసీల్దార్ ఆర్జేవీ.రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పంపిణీపై విజిలెన్స్ మరింత విస్తృత పరచాలి

మొదటిపేజీ తరువాయి

కోసం నిర్దేశించుకున్న ఫోర్టిఫైడ్ రైస్‌నిల్వఉండేలా చూసుకోవాలని ఆదేశిం చారు. సిఎమ్ఆర్ కింద 27,722 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ విషయంలో ఇప్పటి వరకు 22,533 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి అయిందని, వాటికి సంబంధించి రసీదు నిర్ధారణ చేసుకోవడం జరిగిందన్నారు.

మిగిలిన 5,191మెట్రిక్ టన్నులకు మిల్లుల నుంచి రసీదులు పొందాల్సి ఉందన్నారు.పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రజా పంపిణీ కోసం కేటాయించే వరిలో సూక్ష్మపోషకాలను జోడించడం కోసం అవసరమైన ఫోర్టిఫైడ్ రైస్ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మిల్లింగ్ , ప్రాసెసింగ్ సమయంలో వరిలో కోల్పోయిన సూక్ష్మపోషకాలను పునరుద్ధరించడానికి, ఇతర విటమిన్లు మరియు ఖనిజాలను జోడించడం ద్వారా విటమిన్లు మరియు ఖనిజాల స్థాయిని పెంచడానికి ఉపయోగపడుతుంద న్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ రైస్ నిర్దేశించిన పాళ్లలో కలప వలసి ఉంటుందన్నారు. సిఎమ్ఆర్ మిల్లులు వద్ద ధాన్యం నిల్వలు, ధాన్యం ఆడడం ద్వారా ఉత్పత్తి అయిన బియ్యం, అంతకు ముందు మిల్లులు వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేసుకుని మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు. పునర్ వినియోగ విధానం పై దృష్టి పెట్టడం తప్పని సరి అన్నారు. ఇందు కోసం అవసరమైన విజిలెన్స్ కార్యక్రమాలు సమాంతరంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ పిప్రశాంతి తెలిపారు.

జిల్లాకు 1258.664 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చెయ్యగా, జిల్లాలో 232 ఎమ్ టి లు వినియోగించగా , 67 ఎమ్. టి లు నెల్లూరుకు , ఇంకా 789 ఎమ్ టి లు గోడాన్ స్టాక్ రూపంలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా 181.58 ఎమ్ టి లు నిలవ ఉందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ పోషక విలువలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి విషయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం రవాణా వ్యవస్థ పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పర్యవేక్షణా తప్పనిసరి చెయ్య లన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్.. ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ టి రాధిక, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌కు 100 సిమెంట్ బస్తాలు

**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** ప్రెస్ క్లబ్ నూతన అదనపు భవన నిర్మాణానికి అవసరమైన వంద సిమెంట్ బస్తాలను మంత్రి నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ తరపున అందజేశారు. ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు ను ప్రెస్ క్లబ్ సభ్యులంతా కలిసి భవన నిర్మాణానికి సాయం చేయమని కోరగా ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు వరకు ఇప్పిస్తానని, అవసరమైతే నా సొంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి స్లాబ్ కి సంబంధించి ధర్మారావు ఫౌండేషన్ ద్వారా వంద బస్తాలు సిమెంట్ ఇమ్మని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే అందజేసే ఏర్పాటు చేశారు. వీటిని ఫౌండేషన్ ప్రతినిధులు రావూరి వెంకట అప్పారావు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ, పొట్నూరి శ్రీనివాసరావు, ధనాని సూర్య ప్రకాష్, మల్లంపల్లి పకీర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ముత్యాల శ్రీనివాస్, మండేల అప్పలరాజు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి అడిగిన వెంటనే సిమెంట్ బస్తాలు అందజేసిన ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్ మంత్రి రామానాయుడుకు ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు జరుగుతున్న ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ,కోశాధికారి తోట రాంబాబు,ఉపాధ్యక్షులు గోపరాజు సత్యనారాయణ (గోపి,) బుడ్డిగ గోపి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం రాయితీతో పశువుల దాణా

కైకలూరు,మేజర్‌న్యూస్ : స్థానిక కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండవల్లి ,ముదినేపల్లి మండలాలలో పశువులు వున్న రైతులకు 50 శాతం రాయితీతో పశువుల దాణా అర్హులైన రైతులకు అందజేసిన గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మార్కెట్లో 50కిలోల దాణా బస్తా ధర రూ. 1,110 ఉండగా 50శాతం రాయితీతో రైతులకు రూ.555 లకి ప్రభుత్వం అందిస్తోంది. ఈరాయితిని పశు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ (బాబి)పూల రామచందర్రావు (రాజి) ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు..

మొదటిపేజీ తరువాయి

టి.విని డి.ఎమ్.ఇ నరసింహం ప్రారంభించ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు సులభంగా పాత్యాంశాల బోధనకు ఉపయోగపడుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో కూడా పెను మార్పులు వస్తున్నాయని తెలిపారు. కాలంతో పోటీపడి అనుకున్న లక్ష్యాలను అధిగమించిందుకు విద్యార్థులకు ఇటువంటి టెక్నాలజీ సమకూర్చిన ఆర్థో పెడిక్ విభాగాధిపతి, సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ ను ఆయన అభినంధించారు.

ఈ సందర్భంగా ఆర్థో పెడిక్ విభాగాధిపతి, జిజి హెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ డిజిటల్ బోర్ట్ ఇంటరాక్టీవ్ టి.వి ద్వారా అదునాతన విధానంలో వైద్య విద్యార్థులకు బోధనలు నిర్వహించడం జరుగుతుందని అలానే శస్త్ర చికిత్స విధానం ద్వారా అవగాహన, అనుభవాలు అందజేయడాని అవకాశం ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ ధీయేటర్ ను అనుసంధానం చేసి క్లిష్ట మైన, అరుదైన కేసుల పై జూనియర్ వైద్యులకు శిక్షణ తరగతులు బోధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగరాయ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్ళు డాక్టర్ శశి, డాక్టర్ పి. ఉమా మహేశ్వ రరావు, డిప్యూటీ సుపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్.పి.యశోదమ్మ, ఏ.ఆర్.ఎమ్.వో డాక్టర్ వై. లావణ్య, ఆర్థోపెడిక్ ఫాకల్టీస్, పి.జి. వైద్యులు ఉన్నారు.

# రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విప్లవంకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

ఏర్పరచుకోవచాన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నూతన వ్యాపార ఆలోచనలతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తే వారికి బ్యాంకుల నుంచి లోన్లు, ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరు చేయించడంతోపాటు ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లలో యూనిట్లు నెలకొల్పడానికి అన్ని మౌలిక వసతులు కల్పించిన గదులను కేటాయించడం జరుగుతుందన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

ఏటా రాష్ట్రంలో 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఇప్పటివరకు 8 లక్షల కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో 200 మంది మహిళలకు రామచంద్రపురం పట్టణంలో మార్కెట్ యార్డ్ ప్రాంతంలో షాపులు కేటాయించి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో సిఎస్ఆర్ నిధులతో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. హసనాబాద్ నుంచి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏరియాకు రోడ్డు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా రాయితీలు అందించడం జరిగిందన్నారు. తద్వారా 24 మందికి ఉపాధి కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఎంతగానో కృషి చేశారన్నారు. రెండు వారాలలో టెండర్లు పిలిచి కాంప్లెక్స్ నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. 8 నెలల లోపు సంబంధిత ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లో 1300 చదరపు అడుగుల విస్తీర్ణం గల 20 యూనిట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీకుంటున్నామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న యువత పారిశ్రామిక యూనిట్లను నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ఔత్సాహిక యువకులు మంచి వ్యాపార ఆలోచనలతో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా ఔస్థాయిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంతోపాటు సబ్సిడీలు మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి అఖిల, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, ఎంపీపీ అంబటి భవాని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ మద్యం బెల్టు షాపులు అరికట్టాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాల కూటమి (ఏఎస్‌కె) నాయకులు శనివారం డిమాండ్ చేశారు. మండల స్థాయి అధికారుల సహకారం ఉందని వారు ఆరోపణలు చేశారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని కొన్ని మండలాల్లో వాటి పరిధిలో ఉన్న గ్రామాల్లో పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా అక్రమ మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. మద్యానికి అలవాటు పడిన పేదవారు అధిక ధర పెట్టి కొనుగోలు చేయవలసిన పరిస్థితి వస్తుందని, అందువలన కూలీ పనులు చేసుకుని బ్రతికే కుటుంబాలలో కలహాలు ఏర్పడి వారి బ్రతుకులు రోడ్డున పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే ఏజెన్సీ ప్రాంతంలో ఎట్టి పరిస్థితులలో మద్యం బెల్టు షాపులు ఉండటానికి అంగీకరించబోమని ఆదివాసీ సంఘాల కూటమి నాయకులు ఆదివాసీ చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన గ్రామీణ ప్రాంతాల్లో పేసా చట్టం, 1/70 చట్టం అమలులో ఉందని దాని ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలను కాపాడుకుంటూ, గ్రామభివృద్ధి కొరకు మా ఊళ్ళో మా రాజ్యం (పాలన) ఉండాలనేది దాని అర్థమని అన్నారు. ఏజెన్సీలో పేదవారు కూలికి వెళ్తే గాని డొక్కాడని పరిస్థితి ఉందని , రోజుకి గరిష్టంగా మూడు వందల రూపాయలు వస్తాయని,ఆ కూలీ పనులు కూడా ప్రతి రోజు దొరకవని, వచ్చిన ఆ మూడు వందల రూపాయలు కూడా మద్యానికే ఖర్చు అయితే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. అయితే కొన్ని మండలాల్లో పోలీసులు అక్రమ మద్యం బెల్టు షాపులు నిర్వహించుకోవడం కోసం అక్రమ మద్యం బెల్టు షాపుల నిర్వాహకులు నుండి కొంత సొమ్ము నెల నెలా వారికి అందేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పోలీసులు, కొంతమంది వ్యాపారులు వారి లాభం కోసం ఆదివాసీ కుటుంబాలను రోడ్డు మీదకు ఈడ్చవద్దన్నారు. ఇటువంటి విధానాలు అవినీతికి సహకరించడమే అవుతుందన్నారు. ఈ విషయంలో రంపచోడవరం డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో అక్రమ మద్యం బెల్టు షాపులు లేకుండా నిరోధించేందుకు మండల స్థాయిలో పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తే మద్యం దుకాణాల లైసెన్స్ లు రద్దు చేస్తామని గతంలో ప్రభుత్వం తెలిపిందని, ఈ క్రమంలో కొన్ని చోట్ల అధికారులు అక్రమ మద్యం బెల్టు షాపుల నిర్వాహకులు నుండి మద్యం బాటిల్స్ ని స్వాధీనం చేసుకుని కేసులు పెట్టడం జరిగిందని, కొన్ని చోట్ల కేసులు పెట్టలేదన్నారు. అయితే ఆ మద్యం బాటిళ్లు ఏ మద్యం షాపు నుండి తీసుకున్నారో విచారణ చేసి ఆ మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# దెబ్బతిన్న ఉద్యాన పంటలు

## - లబోదిబోమంటున్న రైతులు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆకాల వర్షాలు ఈదురు గాలులతో రైతాంగానికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. చేతికి అందిన పంట ఇంటికి చేరేలోపు నేలపాలు అవుతుంది. మండలంలో సుమారు రెండు వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగువుతుండగా ఇటీవల కురిసిన ఈదురుగాలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. అరటి, దొండ, పూల తోటలు నేల కోరగడంతో రైతులకు అపారా నష్టం సంబంవించింది. వర్షాలు గాలులకు రబీ రైతులు ధాన్యం తడిసి నష్టపోగా లక్షల రూపాయలు సాగు పెట్టుబడులు పెట్టి సేద్యం చేసిన ఉద్యాన పంటలు గాలులకు నేలకొరకడంతో రైతాంగం లక్షలాది రూపాయి నష్టపోయింది. ఈదురు గాలులు వర్షాలకు ఉద్యాన పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో

స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 2,05,750/-, అన్నదాన విరాళాల ద్వారా రూ. 76,031/-లు,కేశఖండన ద్వారా రూ. 8,840/-, తులాభారం ద్వారా రూ. 700/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 24,690/- మొత్తం రూ. 3,16,011/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, పెద్దింటి పురుషోత్తమా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహన రావు,సత్యనారాయణ,ఇతరస్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "విశాఖపట్నం చరిత్ర" పుస్తక ఆవిష్కరణ




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత ర్యాలి ప్రసాద్ రచించిన "విశాఖపట్నం చరిత్ర" పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ఈనాటి తరానికి విశాఖపట్నం ప్రాచీన కాలం నుండి విశిష్టతను తెలిపేది ఈ విశాఖపట్నం చరిత్ర పుస్తకమని, నేటి సోషల్ మీడియా కాలంలో పుస్తక పఠనం చాలా తగ్గిందని, తిరిగి యువత మన ప్రాంతం చరిత్రను తెలుసుకోవాలని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన ఎన్.బుచ్చిరెడ్డి మాట్లాడుతూ చరిత్ర రచనలు చేయడం రాబోయే తరాలకు చాలా అవసరమని రచయిత ర్యాలి ప్రసాద్ ఆ పనిని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తాడి మాచారెడ్డి మాట్లాడుతూ సమాజం చరిత్రను ఆసక్తిగా చదివే విధంగా రచయిత ఈ పుస్తక రచన చేశారని అభిప్రాయపడ్డారు. రచయిత ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని కాలం నుండి విశాఖపట్నం చారిత్రకంగా తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తుందని, ఆ చరిత్ర నేటి తరానికి అందించాలని ఈ పుస్తకం రచించినట్లు తెలియజేశారు. అనంతరం రచయిత ర్యాలి ప్రసాదును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.సూర్య భాస్కర్, టి.వి.వి.సత్యనారాయణ, కె.రామరాజు, వడిశెట్టి భాస్కర రెడ్డి, పలువురు సాహిత్యాభిమానులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేట, గండేపల్లిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు





**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ, గండేపల్లి వెలుగు భవనంలోనూ ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూప్రారంభించారు. గండేపల్లి లో జరిగిన కార్యక్రమానికి ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలని ఇదే కూటమి ప్రభుత్వం విధానమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మూడు నెలలపాటు శిక్షణ వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, బిజెపి దాట్ల కృష్ణ వర్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కన్నబాబు, ఘాజింగం సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, చలగళ్ల దొరబాబు, పైడిపాల సూరిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, బుసాల విష్ణుమూర్తి, శిలామంతుల వీరబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, దాపర్తి సీతారామయ్య, జగ్గంపేట, గండేపల్లి ఎంపీడీవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# టాటా ఎలక్ట్రానిక్స్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



31 మంది ఎంపిక, నియామక పత్రాలు అందజేత
సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌కు
కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగార్డులు ..

**రామచంద్రపురం,మే10:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నతఆశయంతో"సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో శనివారం రామచంద్రపురం వివిఎస్‌ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు తరలివచ్చారు. ప్రఖ్యాత టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ హెచ్‌ఆర్లు మేజర్ సరిత, దీపిక, శాంతిల్ లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థుల యొక్క స్కిల్ నైపుణ్యత గుర్తించేందుకు పరీక్ష నిర్వహించారు. పరీక్షల్లో ఎంపికైన 31 మంది మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రథముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారి (బెంగళూరు సమీపంలోని -హోసూరు) వారితో మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారినే అప్రెంటిస్షిప్ కు ఎంపిక చేసామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ %వీజీజ% కంపెనీ హోసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్వాంగ సుందరంగా దేవాలయ నిర్మాణం



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** మండలంలోని, రామవరం గ్రామంలో తలపెట్టనున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణము సర్వాంగ సుందరంగా జరగబోతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట దుర్గేశ్ అన్నారు. పునర్నిర్మాణంలో భాగంగా శనివారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట దుర్గేశ్, ఎఈ కళ్యాణ్ కలిసి గ్రామ పెద్దల సమక్షములో ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి ఆలయ కార్యనిర్వాహణాధికారికి సూచనలు చేశారు. గ్రామ పెద్దలు, భక్తులు, యావన్మంది గ్రామ ప్రజానికం సహాయ సహకారాలతో ఆలయ పునర్నిర్మాణం భక్తిశ్రద్ధలతో పూర్తి చేయడం జరుగుతుందని ఈ ఆలయ పునర్నిర్మాణానికి అందరూ సహకరించాలని అన్నారు.

## ఘనంగా అచ్యుత రామ్ జన్మదిన వేడుకలు



**కాకినాడ మేజర్‌న్యూస్:**అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు గారి కుమారుడు అచ్యుత్ రామ్ పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలు అరుణ హాస్పిటల్ నందు ఘనంగా జరిగినాయి ఈ వేడుకలకు కమ్యూనిటీ పారామెడిక్స్ %డ% ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (డి పి ఎం పి అసోసియేషన్) కాకినాడ జిల్లా అధ్యక్షులు కె ఎస్ ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు జిల్లా కార్యదర్శి తానీషా జిల్లా సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్ జిల్లాసహాయ కార్యదర్శి మడకా సత్యనారాయణ కాజులూరు కరప మండల అధ్యక్షులు జెవివి సూర్యనారాయణమూర్తి సెక్రటరీ ఆర్ వినాయక కుమార్ కాకినాడ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు తాళ్లరేవు సెక్రటరీ రెహమాన్ షరీఫ్ యానం అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్ సెక్రటరీ ఎస్ రాంబాబు సీనియర్ సభ్యులు కె ఎస్ ఎన్ బాబు కె ఎస్ ఆచార్యులు కే తాతారావు షేక్ బాబ్జి రేవు రాంబాబు విత్తనాల శ్రీనివాస్ కిషోర్ కె జానకి రామ్ బివివి సత్యనారాయణ మొదలైన సభ్యులు పాల్గొనిఅచ్యుత్‌రామ్‌కిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు

# రోగులకు వేగవంతంగా వైద్య సేవలు



జిజిఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్

కాకినాడ,మేజర్‌న్యూస్: ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు వేగవంతంగా అందించేందుకుగాను సిబ్బంది, యంత్రాంగం సమిష్టి సహకారం అవసరమని భావిస్తూ అందుకు అనుగుణంగా ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ సంస్కరణలు చేపట్టారు. ముఖ్యంగా ఆసుపత్రిలో రోగులకు వైద్య సహాయం అందించడంలో కీలకమైన నర్సింగ్ సిబ్బంది సమస్యల పై దృష్టి సారించి వార్డుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ఒక వేదిక ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా సమస్యలు, మౌళిక వసతులు, సౌకర్యాలు తదితర అంశాలను తెలుసుకునేందుకుగాను జిజిహెచ్ కాన్ఫరెన్స్ హాల్లో నర్సింగ్ హెడ్స్ తో డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ వి.వరప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో విభాగాల వారీగా హెడ్ నర్సులు ఎదుర్కొంటున్న, కావాలసిన సదుపాయాలు,పరికరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్.పి. ఆర్. విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ వారికి సత్వర వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత జిజిహెచ్ ఉద్యోగుల అందరిపైన ఉందన్నారు. ఈ క్రమంలో సిబ్బంది సమన్వయం, సహకారం కూడా చాలా అవసరం ఉన్న కారణం గా క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొన్ని సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

ఇటువంటి తరుణం నర్సుల సమస్యలు పరిష్కారం చేయగలిగితే వత్తిడిలేని సేవలు అందిస్తారని అన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఏ ఆర్ఎమ్ వో డాక్టర్ వై. లావణ్య, నర్సింగ్ సూపరింటేండెంట్ ఎన్.సంధ్యారాణి, గ్రేడ్ -2 సుపరింటేండెంట్ ఫ్లోరెన్స్, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు, సార్జెంట్ భీమారావు, సీనియర్ ఎమ్ ఎన్ వో నాని తదితరులు ఉన్నారు.

## పొన్న చెట్టు వాహనంపై శ్రీ స్వామి, అమ్మవారి గ్రామోత్సవం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవరోజు సుగంధ భరిత పరిమళాలు వెదజల్లే పుష్పాలతో, రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించిన పొన్న చెట్టు వాహనంపై శ్రీ స్వామి, అమ్మవార్లను కొండ పై భాగం నుండి తోడుకొని వచ్చి సర్వాంగ సుందరంగా అలంకరించిన పొన్న చెట్టుపై ఆసీనులను చేసి గ్రామ పురవీధులలో వేద పండితులు, అర్చకులు, వ్రత పురోహితులు, భక్తులు నడుమ మంగళ వాయిద్యాలతో, భాజాభజంత్రీలతో కార్యనిర్వహణాధికారి ఈర్ల సుబ్బారావు, వంశపారంపర్య ధర్మకర్త ఐ.వి. రోహిత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా శాస్త్రీయ పద్ధతిలో సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, వివిధ రకాల వేషాలతో శ్రీస్వామి,అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, వ్రత పురోహితులు, అర్చకులు, దేవస్థానం ఈవోవీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్,ఏఈఓకొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంబరాన్ని చూసి భక్తులు, గ్రామస్తులు ఎంతో ఆనందంతో పులకరించిపోయారు.

## నిడదవోలు మండలంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంపు : మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్:** శెట్టిపేటలో 400 మెట్రిక్ టన్నులు, సమిశ్రగూడెంలో 300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు.నిడదవోలు నియోజక వర్గంలోని నిడదవోలు మండలంలోని శెట్టిపేటలో 400 మెట్రిక్ టన్నులు, సమిశ్రగూడెంలో 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం పెంపొందించామని రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విషయమై అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి దుర్గేష్ వెంటనే ధాన్యం సేకరణ లక్ష్యం పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆమేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని మంత్రిఅధికారులను ఆదేశం చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.ధాన్యం సేకరణలో ఏదైనా సమస్య ఉంటే తనదృష్టికి విషయం తీసుకుని రావాలని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని హామీనిచ్చారు.

## దేశ పౌరుల కోసం సుదర్శన హెూమం

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన పెహల్గామ్ దాడికి ఆపరేషన్ సిందూర్‌తో దీటైనా జవాబు ఇచ్చింది అయినా పాకిస్థాన్ తమ వైఖరిని మార్చుకోకుండా మన దేశ సరిహద్దుల్లో ఆర్మీ పైన ,పౌరులపైన దాడిచేయ్యటంతో మన దేశ ఆర్మీ సమర్ధవంతంగా ఎదురుకుంటూ ఉగ్రవాదుల స్థావరాలని నేల మట్టం చేసి వారి విషయంలో జరుగుతున్న యుద్ధంలో మన దేశ జవాన్‌లకు,పౌరులకు ఏమి జరగకుండా అంత మంచి జరగాలని ఉగ్రవాదం నశించాలి అని గవర్నమెంట్ హామిల కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు మండల ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో శ్రీ మీసాల వెంకన్న సన్నిధిలో సుదర్శన హెూమం జరిపించారు.

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు బేష్

**రాజమహేంద్రవరంలో గెయిల్ కార్పొరేట్ సంస్థ ఏర్పాటు చేసిన "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి..**

**చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో తూర్పుగోదావరి జిల్లాను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్న కలెక్టర్ పి. ప్రశాంతిని అభినందించిన మంత్రి దుర్గేష్..**





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** పోషకాహార లోపం, ఆర్థికపరమైన ఇబ్బందులు, తల్లిదండ్రుల్లో సరైన అవగాహన లేమి, బలవర్థకమైన ఆహారం అందకపోవడం తదితర కారణాలతో సరైన రీతిలో ఎదగని చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమం రూపొందించడం శుభ పరిణామం అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. శనివారం రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో గెయిల్ లిమిటెడ్ కంపెనీ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధులతో ఏర్పాటు చేసిన "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా "చిన్నారి ఆరోగ్యం"పోస్టర్ ను ఆవిష్కరించారు.అంగన్వాడీద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, అక్కడి పదార్థాలను రుచి చూశారు. అనంతరం ఈనెలాఖరున పదవీ విరమణ చేయనున్న జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి ని సన్మానించారు.కార్యక్రమం చివర్లో బాలింతలకి శ్రీమంతం, చిన్నారులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించారు.సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లాలో ఏర్పాటు చేసినఈ తరహా కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి ఆదర్శంగా (రోల్‌మోడల్)గా నిలవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రంలో అన్ని చోట్లా జరగాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలో 6 నెలల వయస్సు నుండి ఆరేళ్ల వయసు గల దాదాపు 74,238 మంది చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయడం సంతోషకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో 1438 మంది చిన్నారులు ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారికోసం "చిన్నారి ఆరోగ్యం" పేరుతో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి, తద్వారా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి,సామాజిక బాధ్యతతో ఆయా చిన్నారులను పోషకాహార లోపం నుండి సంపూర్ణ పోషణ వైపుకి నడిపించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన ప్రతి ఒక్కరి కృషిని మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. ప్రత్యేకించి విభిన్న కారణాలతో బలవర్థక బాలలుగా ఎదగలేకపోయిన చిన్నారులను పోషకాహార లోపం నుండి సంపూర్ణ పోషణ వైపుకి నడిపిస్తూ రాష్ట్రంలోనే తూర్పుగోదావరిని ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్న కలెక్టర్ పి. ప్రశాంతిని మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టేందుకు ఆర్థిక సహకారం అందించిన గెయిల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు.ప్రత్యేక పోషకాహార విలువలున్న ఆహార కిట్ ను ప్రతి నెలా చిన్నారులకు అందజేయాలన్న గెయిల్ యాజమాన్యం ఉద్దేశం మంచిదన్నారు. బాలమిత్రల ద్వారా చిన్నారుల డేటాను రూపొందించడం తద్వారా సమగ్ర కార్యక్రమంగా రూపొందించడం అభినందనీయమన్నారు. తమ ఇబ్బందులను అధిగమించి క్షేత్రస్థాయిలో చిన్నారుల ఆరోగ్యమే ముఖ్యంగా, అంగన్ వాడీకి వచ్చే బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లను మంత్రి అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి కీలకమైన తొలిదశలో వారి భద్రత, ఆరోగ్య సంరక్షణకు ప్రాముఖ్యతనివ్వాలని సూచించారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి దుర్గేష్ వివరించారు. గర్భవతులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.పిల్లల ఆరోగ్యంలో సమస్యలు, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం, పోషకాహారలోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కృషి చేయాలని సూచించారు. ప్రమాదకరమైన హెచ్ఐవి బారిన పడిన పిల్లలకి సరైన పోషక ఆహారం అందజేస్తే వారి జీవిత కాలం పొడిగించడం సాధ్యం అవుతుందని తెలిపారు.. క్రమం తప్పకుండా పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత తో కూడినదిగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాల్సిన ఆవశ్యకత ను వివరించారు. ఉద్యోగులు ఒక బాధ్యతతో విధి నిర్వహణలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు.. ఇందులో ప్రజలని, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చెయ్యాలని మంత్రి సూచించారు. సమాజంలో ఆరోగ్య వంతమైన పిల్లలు తయారైతేనే ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందన్నారు. స్త్రీ,శిశు సంక్షేమం, వైద్య శాఖలకు చెందిన అధికారులు అంతా కలిసి చేస్తున్న కార్యక్రమం సత్ఫలితాలిస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగానికి, జీతానికి సంబంధం లేకుండా కష్టపడుతున్నారని కొనియాడారు.

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. సమాజంలో ఎవరైతే ఆరోగ్య ప్రయోజనాలు పొందలేక పోతున్నారో, సరైన పోషక విలువలు కలిగిన ఆహారం పొందలేక పోతున్నారో అటువంటి వారిని గుర్తించి అందుకు అనుగుణంగా తగిన అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషక విలువలు పెంచే దిశగా తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ను ఇందులో భాగస్వామ్యం చెయ్యాలనే లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.. గతంలో జిల్లాలో విజయవంతంగా చేపట్టిన బంగారు కొండ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశం తో "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం, తల్లితండ్రులు తీసుకోవలసిన జాగ్రత్త ల పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.అతితీవ్ర పోషకాహార లోపం ఉన్న 6 నెలల నుండి 6 సంవత్సరముల వరకు ఉన్న పిల్లల తో పాటుగా క్షయ, హెచ్ ఐ వి పాజిటివ్, సికిల్ సెల్ అనీమియా, తలసీమియా, తదితర వ్యాదులతో బాధపడుతున్న పిల్లలకు కూడా "చిన్నారి ఆరోగ్యం" కిట్లు అందిస్తూ వారి ఆరోగ్య పర్యవేక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.


జిల్లాలో 1448 అతితీవ్ర పోష కాహారం లోపం ఉన్న పిల్లలు, 95 మంది తీవ్ర అనారోగ్యము తో బాధపడుతున్న పిల్లలు అందరికి బాలమిత్ర లను గుర్తించి చిన్నారి ఆరోగ్యం పిల్లలతో వారిని మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. బాలమిత్ర లు ప్రతి బుధవారం చిన్నారి ఆరోగ్యం పిల్లలను సందర్శించి వారి ఎత్తు, బరువు, ఆరోగ్యస్థితిని పరీక్షించి ఆ వివరాలు చిన్నారి ఆరోగ్య%శీ% యాప్ లో అప్లోడ్ చేస్తారు. నెలకు ఒకసారి పోషాహారం కిట్స్ పంపిణి చెయ్యడం, వారి ఆరోగ్య వివరాలు అప్లోడ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ, కొన్ని వ్యాధులు వంశపార్య పరంగా రావడం, సరైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించక పోవడం, ప్రయాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల చిన్న పిల్లలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహార పదార్థాలు తీసుకోవాలని , ప్రభుత్వ ఆసుపత్రులలో అందచేస్తున్న ఆరోగ్య సేవలు వినియోగించు కోవాలని కోరారు. పోషక విలువలతో కూడిన చిన్నారి ఆరోగ్యం కిట్ ను చిన్నారి ఆరోగ్యం పిల్లలకు అందించి అది సక్రమముగా వినియోగించేలా చూస్తామని , "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమం లో గుర్తించిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు.గెయిల్ ప్రతినిధులు జనరల్ మేనేజర్ వైఎ కుమార్ మాట్లాడుతూ, చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం లో గెయిల్ ను భాగస్వామ్యం చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నారులకు సంపూర్ణ పోషణ కూడిన ఆహారం అందచేసే ప్రక్రియలో గెయిల్ సంస్థ ద్వారా రూ.38 లక్షల ఆర్థిక చేయూత అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, గెయిల్ ప్రతినిధులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) దీవి ప్రభాకర్,డిజిఎం కేరాజన్, అమరావతి సొల్యూషన్స్ అనిల్ కుమార్, డిఎమ్‌హెచ్‌వో కే వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎమ్ హెచ్ వో ఎన్ వసుంధర, ఆర్‌ఎమ్‌సి, ఐసిడి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళీ నాయక్ వీర మరణం కలచివేసింది:మంత్రి కందుల దుర్గేష్


**పాకిస్థాన్ ఉగ్రమూకల దాడిలో వీర మరణం పొందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థన**

**రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన మంత్రి దుర్గేష్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** దుష్టశక్తుల ఆటలను కట్టించే విధంగా అద్భుతమైన కార్యదీక్షతో ముందుకు వెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనను, అమలు చేస్తున్న త్రివిధ దళాల గొప్పదనాన్ని, అందులో అసువులు బాసిన భారత జవాన్లను స్మరించుకుందామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో గెయిన్స్ లిమిటెడ్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన "చిన్నారి ఆరోగ్యం" కార్యక్రమ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, భిన్న భాషలున్న సువిశాల భారతదేశంలో యుద్ధం వస్తే అందరం ఒక్కటే అన్న విధంగా ధైర్యం, స్థైర్యం గలిగిన సైనికులకు అండగా నిలబడతామని చాటి చెబుదామన్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల దాడిలో వీర మరణం పొందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ప్రత్యేకించి పాక్ కాల్పుల్లో చొరబాటుదారులను హతమార్చే క్రమంలో ఏపీకి చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం కలచివేసిందని నివాళులు అర్పించారు.అందరం దేశ సమగ్రతకు నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భారత్ మాతాకీ జై, జై జవాన్ అని మంత్రి దుర్గేష్ నినదించారు.

## పోగొట్టుకున్న సూట్ కేసు బాధితునికి అప్పజెప్పిన శ్యామ్



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** రాజస్థాన్‌కి సంబంధించిన సజన్ రాజు రాజమండ్రిలో ఫంక్షన్కు వెళ్ళుటకు గాను విజయవాడ నుండి రాజమండ్రి తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి, విలువైన పట్టు చీరలు సూట్ కేస్‌ను మర్చిపోయి దిగి, తన సూట్ కేస్ చూసుకొనిసూట్‌కేస్‌లేకపోవడంతోరాజమండ్రి డిఎస్పి వారిని ఫోన్లో సంభాషించగా రాజమండ్రి డిఎస్‌ఆర్‌పి జయరాం ప్రసాద్ సూచనల ప్రకారం, కాకినాడ లైన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జిఆర్‌పి ఎస్సై శ్రీనివాసరావు, అన్నవరం హెచ్‌సి శ్యామ్ తిరుమల ట్రైన్‌లో ముమ్మరంగా తనిఖీచేసి పోగొట్టుకున్న లగేజ్‌ను కనుగొని బాధితులకు అప్పగించ డమైనది. విలువైన వస్తువులు, పట్టు చీరలుగల బ్యాగు చూసి చాలా సంతోషించి, వారు జిఆర్‌పి ని అభినందించడమైనది.